

# నీడల్లో నిజం

★

రచన : శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు.

'అది ఆరో తరగతి', మధ్యాహ్నం లాస్ట్ పీరియడ్‌లో డ్రిల్లు టీచరు రాలేదు. డ్రిల్లు టీచర్ సెలవు కారణంగా ఆ తరగతిని హెడ్మాష్టరుకు విడిచిపెట్టారు. దీపక్ స్కూలు నుండి ఇంటికి బయలుదేరాడు. స్కూల్లో ఆ ఒక్క క్లాసు విడిచిపెట్టడం చేత రోడ్డు అంత రద్దీగా లేదు. మరి దీపక్ ఫ్రెండ్స్‌తో కాకుండా ఒంటరిగానే ఇంటి ముఖం పట్టాడు. తాను ఒంటరిగా ఉండడం చేత మనసులో ఏదో ఆలోచనలో సంతృప్తితో నడుస్తున్నాడు. త్రోవలో ఎదురైన రిక్షాలను, బస్సులను దాటుకుంటూ కొంతసేపు పరుగెడుతూ మరి కొంతసేపు నడుస్తూ మరి రోడ్డుపై ఉన్న రాళ్ళను బూటుతో తన్నుకుంటూ హుషారుగా ఇంటికి చేరుకున్నాడు.

దీపక్ ఇంటికి చేరేసరికి ఆనందం అంతా ఒకేసారి మాయమయ్యేటట్లుగా గుమ్మంలో ముత్యాలు కనిపించాడు. తనకు రోజూ స్కూలు నుండి ఇంటికి చేరేసరికి ఆనందంగా పలుకరించే ముత్యాలు తలదించుకుని కనబడేసరికి దీపక్‌కి ఆదోలా అనిపించింది. ఏదో అడగాలని అనుకున్నాడు. కాని ఇంట్లో నుండి నాన్న గట్టిగా ఎవర్నో కోపబడుతున్నట్టు మాటలు వినిపిస్తున్నాయి. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ బూటు చప్పుడు కాకుండా ఏమి తెలీనట్లు తన గదిలోకి వెళ్ళాడు దీపక్. స్పష్టంగా తండ్రి మాటలు వింటున్నాడు. ఆ మాటలు వినేసరికి గుండె ఆగినంత పనయింది దీపక్‌కు అయినా వినడం మానలేదు.

'నోర్ముయ్ ఇంట్లో ఏలోటు జరిగిందని ఈ పనిచేశావ్!' అని తండ్రి గొంతు కఠోరంగా వినిపించింది.

'నేనేమి ఎరుగను బాబు, సత్తె పెమాణకంగా...' అంటుంది పనిమనిషి అప్పలమ్మ.

'నువ్వు నిజం చెప్పేదాక విడిచిపెట్టేది లేదు, నాటకాలు చేస్తున్నావా!'

'లేదు బాబు! నేనేమి ఎరుగను, పెమాణకంగా సెపుతున్నాను' అని ఏడుస్తూ చెబుతుంది అప్పలమ్మ.


'నువ్వు, నీ ప్రమాణాలు కట్టిపెట్టు, నీ నోటెంట నిజం వచ్చేదాకా విడిచి పెట్టేది లేదు'

జై వారి

అపూర్వ...


తయారింపులు!!

★



మా జెట్ పంపు
ఎంత లోతైన
బావినుంచైనా
చక్కగా నీళ్ళు
అందించును.

అతి నాజూకైన రీతిలో
శ్రమ ఇవ్వని రీతిలో
తయారించాము.



పిండి రుబ్బె
యంత్రములు!!
ఇదొక
నవీన పద్ధతిలో
తయారైనది
విరివిరిగా అమ్మ
డౌతున్నవి.

: తయారించువారు :

**Vijai Electrical Industries**

**6/43, Avanashi Road,**

**Coimbatore - 641 037.**

దీపక్ తండ్రి పోలీసు ఆఫీసరు. తన పోలీసు ఆఫీసరై ఉండగా తన ఇంట్లో దొంగతనం జరిగిందంటే అది తనకు అప్రతిష్టే కదా మరి! అందుకే పనిమనిషిని నిలదీసి అడుగుతున్నాడు.

'ఇంకా నువ్వు జరిగింది చెప్పక పోతే మరి నిన్నేమి చేస్తానో చూడు' అని గుడ్లెఱ్ఱ చేస్తూ అన్నాడు.

'మరేం...మరేం...మరేం' అని గుటక లేస్తూ అంది అప్పిలమ్మ. మరేం! తొందరగా ఈ పోలీసు ఆఫీసరు ప్రభాకరం అంటే ఏంటను కున్నావు. గజదొంగలకే గడ, గడ, నువ్వనగా ఎంత?' అని గద్దిస్తూ అన్నాడు.

'ఏమే! చెప్పవేం, తొందరగా చెప్పు. ఉదయం అమ్మగారు లేకపోవడం పిల్లలు పైౖవెటుకి పోవడం చూసి ఈ పని చేస్తావా? ఈ రోజు బియ్యం, రేపు డబ్బు ఏం!... అంతేనా!...' అని కళ్ళు ఎర్రజేస్తూ అన్నాడు.

దీపక్ తల్లి ప్రక్కనే ఉంది ఏమనాలో తోచలేదు. మరి ఉండపట్టలేక 'వేగం చెప్పవే! ఏం జరిగిందో!' అని ఊరుకుంది.

'అది ఎందుకు చేస్తాది రెండు తగిలిస్తే కాని చెప్పదు' అని అన్నాడు మిక్కిమీరిన కోపంతో.

తప్పదని నోరు విప్పింది పనిమనిషి 'మరేం, మరేం మన బాబు, మన దీపక్ బాబు' అని గుటకలు వేసింది.

'ఏం! వాడేం చేశాడంటావు? సిగ్గులేదు! నీకు వాడి మీద చెప్పడానికి'

'అవును బాబు...మన దీపక్ బాబే'...

ఆ మాట వినేసరికి ప్రభాకరంకి ఒళ్ళు మండింది.

'ఒరేయ్ దీపక్ ఇటురా' అని ఇల్లంతా దద్దరిల్లేలా అరిచాడు. ఆ కేకలకే గుండె అదిరింది ఒళ్ళంతా చెమట పట్టింది. కాళ్ళు ముందుకు రావడం లేదు. మెల్లిగా తలుపు ముందుకు తోసుకొని అడుగులో అడుగు వేసుకుంటూ తప్పని సరని వచ్చాడు దీపక్.


'ఓరేయ్! నీకు ఇది తెలుసా...' అని గద్దిస్తూ అడిగాడు. అవునన్నట్లు తల ఊపుతూ తలదించుకున్నాడు దీపక్. నోట మాట రాలేదు, కళ్ళంట నీరు మాత్రం ఆగడం లేదు.

'ఇదేం... పాడు బుద్ధిరా నీకు! ఇంట్లో దొంగతనం చేస్తావా!' 'నే సెప్తా ఇనండి బాబు, పొద్దుట అమ్మగారు గుడికి ఎళ్ళినారు మరేం... దీపక్ బాబువచ్చి, బత్తాలోనించి ఓ ఆరు మానికల బియ్యం కట్టమన్నారు. మరేం...అమ్మగారొచ్చిందాకా ఆగమంటె ఆగనేదు బాబు. తీరా మాటకట్టిన తరువాత అమ్మతో సెప్పొద్దు అని దేవుడిమీద పెమాణం ఏయించారు' అని ఏడుపుపెట్టి, చెప్పింది పనిమనిషి.

'అయితే నీకు తెలిసీ ఇంతసేపు చెప్పలేదన్నమాట'

'అవును బాబు! నా నెరుగుదును. ఆ బియ్యం


ప్రీమియర్ కార్పొరేషన్ వారి అపూర్వ తయారింపులు.



- తక్కువ విద్యుచ్ఛక్తి
- దీర్ఘకాల మన్నిక
- మీకు ఎప్పటికీ శ్రమ నివ్వదు.

—: మా తయారింపులు :—

- మోనోబ్లాక్
- బెల్టు పంపు
- డొమెస్టిక్ పంపు
- మోటారు పంపు
- ఎలెక్ట్రిక్ మోటార్
- జెట్ పంపులు
- వెట్ గ్రైండర్స్.




: తయారించువారు :

PHONE : 22408

Premier Corporation
( Prop : P. V. JAGADEESAN )
Papanaikanpalem,
COIMBATORE - 641 037

--: Our Sister Concerns :--

PRIMIER AGRO CORPORATION
Coimbatore - 37
PRIYA CORPORATION
Coimbatore - 37

కూడ మనవీధి చివర్న పెమినేటు మాష్టారికి... ముత్యాలు పరుగెత్తాడు.

'అవున్రా! నిజమేనా?' అని కళ్ళల్లో ఎర్ర జీర కనిపించేటట్టు గద్దించి అడిగాడు. దించిన తల ఎత్తకుండానే అవునన్నట్లు తల ఊపాడు దీపక్. వెంటనే ప్రభాకరం వీధి గుమ్మం వైపు తిరిగి 'ఒకేయ్! ముత్యాలు' అంటూ కేక వేశాడు. ఆ కేక విని గాభరగా వచ్చాడు ముత్యాలు.

'ఏం! బాబూ!' అంటూ.


'దీపక్ ప్రైవేటు మాష్టార్ని నే పిలుస్తున్నానని తీసుకురా'. ఆ మాటలు వింటూనే ముత్యాలు పరుగెత్తాడు.

అయిదు నిమిషాల్లో మాష్టారుతో వచ్చాడు ముత్యాలు. ప్రైవేటు మాష్టార్ని చూసేసరికి ఒళ్ళు కుతకుత లాడింది. ప్రభాకరం మీరేనా మా దీపక్ ప్రైవేటు మాష్టారు' తన పోలీసు ఆఫీసరుహోదాను ఒలకబోస్తూ అన్నాడు.

'ఆఁ... అవునండీ, తరగతి టీచర్నికూడ నేనే' అన్నాడు నెమ్మదిగా.

'మీ పేరు?'

'సత్యనారాయణండి' సత్యం అని పిలుస్తారండి.


జీబ్రా

సమర్పణ!!

★

మీలాంటి క్రీడారంగములో ఉత్సాహం వున్నవారి సంతృప్తి కొరకు, దీర్ఘకాల మన్నిక ఉండేలా మేము అత్యుత్తమమైన నూలుతో తయారించే కాటన్ మరియు నిట్టింగ్ రకాలను మీ ఇష్టాను సారముగా ధరించి ఆనందించండి!!

★

Our Special Varieties In Attractive Colours :

★ ZEEBRA VESTS ★ ZEEBRA TURKEY SHIRTS
★ ZEEBRA BRIEFS ★ ZEEBRA TRUNKS
★ ZEEBRA BABA SUITS
★ ZEEBRA COLOURS & SLACK SHIRTS
★ ZEEBRA 60s BABA SUITS
★ ZEEBRA LADIES JETTIES

: Manufacturers :

Phone : 21686

ZEEBRA HOSIERIES

LAKSHMI NAGAR :: TIRUPUR - 638 602.

'సరే! మా దీపక్ ఈ రోజు ఒక ఘనకార్యం చేశాడు మీకు తెలుసా?' అని ప్రశ్నార్థకంగా చూసాడు.

'తెలియదండి' అని హీనస్వరంతో అన్నారు ఆమాట వినేసరికి ఎక్కడ లేని కోపంవచ్చింది ప్రభాకరంకి.

'అవును మీకెలా తెలుస్తుంది. వాడిచేత దొంగతనం చేయించింది మీరే కదా!' అని చెప్పాడు.

ఆమాటలు వినేసరికి సత్యంగారికి నెత్తిమీద బండ పడినంతపని అయింది ఓరగా దీపక్ ముఖంచూసారు.


ఏదో మాట చెప్పాలనుకున్న నోటమాట రాలేదు. వెంటనే ప్రభాకరం అందుకొని 'చూడండి మాష్టారు! మీరు నేర్పిన విద్యకి మా వాడు ఇంట్లో దొంగతనం చేసాడు అదీ బియ్యం' ముఖంలో కోపాన్ని అణచుకుంటూ నెమ్మదిగా అన్నాడు.


ఆ మాట వినేసరికి అర్థమైంది. జవాబు చెప్పాలనుకునే లోపలే గద్దిస్తూ 'నేను చదువుకునే రోజుల్లో ఎంతో నిజాయితీ నీతిలో బ్రతికేవారు! ఛీ ఛీ అందుకే దేశం ఇలా తగలబడుతోంది. చదువేదో చెప్పి ఉద్ధరిస్తారనుకుంటే, నేర్పింది, ఇదా? ఇలాంటి విద్య నేర్పేకంటె'...రెండు నిమిషాలు యిల్లు మౌనం పాటించింది. నేను తలచుకుంటే ఏదైనా చేయగలను కాని...ప్చ ముఖం చూపవద్దు అని తల ఊపుతూ గద్దించాడు.

సత్యంగారికి కొరడాలతో ఎవరో కొడుతున్నట్టనిపించింది తాను ఏమి చెప్పాలనుకున్న లాభం లేదనిపించింది. చేసేది లేక అక్కడ నుండి బయటకు నడిచారు సత్యంగారు.

♦ ♦ ♦

దీపక్ మనసేమి బాగుండలేదు. పుస్తకం దగ్గరపెట్టుకు కూర్చొన చదవాలనిపించలేదు ఆ రాత్రి అన్నం సహించలేదు. పడుకున్నా నిద్ర పట్టలేదు. మరి ఆ రోజు ఉదయం జరిగినదంతా గుర్తుకువచ్చి కళ్ళకు కట్టినట్లనిపించింది. శని వారం అవడంచేత తలంటుకుని, టిఫిన్ చేసి ప్రైవేట్ కి బయలు దేరే సరికి ఆలస్యం అయింది, పరిగెత్తుకుంటూ ప్రైవేటుకు చేరుకున్నాడు.

LAKSHMI
WET GRINDERS
21 YEARS GLORIOUS SERVICE
SRI LAKSHMI INDUSTRIES
25 DEVANGA HIGH SCHOOL ROAD
COIMBATORE 641 002 • PHONE: 31689
MANUFACTURERS

EXPORTERS
శ్రీ లక్ష్మి
వెట్ గ్రైండర్స్
గత 21 సంవత్సరాల నుంచీ
ప్రసిద్ధి చెందినది.




మా ప్రత్యేక తయారింపులు !!

* డి. ఆర్. ఫైన్ * మాసీక్
* బజాజ్ ఫైన్ * ఐ లెట్
* కూల్ టెక్స్ * కాపిటల్
* సంగమ్ ఇంటర్‌లాక్ * ఓపిక్
* టిప్‌టాప్ * కింగ్ కాంగ్
* స్కై రాజ్ * రాకెట్

ఇవికాక ∗ జెట్టీలు ∗ లండన్ ∗ స్విమ్మర్ ∗ బాబి అన్నిరకాల కలర్ వస్త్రములు మరియు ఫాన్సీరకాలు అన్ని ప్రముఖ బట్టల షాపులోనూ దొరుకును.

BAJAJ KNITTERS - Lakshminagar - Tirupur - 638 602.

అయినా కాళ్ళు తడబడ్డాయి. దీపక్ వచ్చేసరికి కుర్చీలో సత్యంగారు లేరు. ఎక్కడికో వెళ్ళారని అనుకున్నాడు. పిల్లలంతా గొడవ చేస్తున్నారు. వరండా చివరివరుసలో కూర్చున్నాడు.

'మాస్టారేరి' అని గాభరగా పక్క విద్యార్థిని అడిగాడు దీపక్. 'ఇంట్లోకి వెళ్ళారు ఎవరో! చుట్టాలువచ్చారట' అని జవాబు చెప్పాడు దీపక్ కి మనసు కుదుట పడింది. మరి సత్యగారంటే దీపక్ కి ఎంతో అభిమానం, ఎంతో గౌరవం కూడా ఎంతో చక్కగా పాఠాలు ప్రైవేటులోనే కాదు, స్కూల్లో కూడ. పిల్లలందరికి బోధపడేటట్లు చెబుతారు. మాస్టారు లేకపోవడంతో వరండాలో ప్రైవేటు పిల్లలు గోల చేస్తున్నారు.

రాము కుర్చీదగ్గర నిల్చొని 'మరి మాస్టారికి ఎన్నిమాసాలు జీతాలు అందక పోయినా, బడిలో, ప్రైవేట్లో ఎంతో ఓపిగ్గా పాఠాలు చెప్తారు. మరి ఈ రోజో...!' అని కేరింతలు కొడుతూ అన్నాడు. దీపక్ కి ఆ మాటలు ఏమి నచ్చలేదు.

చంద్రం నిల్చొని 'ఒరేయ్! చదవండి! చదవండీ!' అని హేళనగా అన్నాడు.

గోపి నిల్చొని, 'సత్యంగారు పాఠాలు చెప్పేటప్పుడు నవరసాలు ఒలికిస్తూ చెప్పగలరు. మరి ఈ రోజో పాపం! ప్చ్...నీరసమె' అన్నాడు. కుమార్ నిల్చొని 'పాపం! ఈ రోజు యింటి నిండా చుట్టాలే! ఏం చేస్తారో... మనకు ఈ రోజు సెలవ్, ఇంట్లో వ్యాపకం చూసుకుంటే సరి...' అని జాలి నటిస్తూ అన్నాడు.

పిల్లలంతా గొల్లుమన్నారు. ఇంతలో మాస్టారు 'సైలెన్స్, సైలెన్స్...' అంటూ వచ్చారు.

వరండా అంతా ఒక్కసారి నిశ్శబ్దం ఆవరించింది. 'చూడండి పిల్లలు! ఈ రోజు నాకు కొద్దిగా పనుంది. మీరు ఇళ్ళకువెళ్ళి పాఠాలు చదవండి, రేపు వచ్చేటప్పుడు లెక్కలు చేసి పట్రోండి' అన్నారు సత్యంగారు.

'రేపు ఆదివారం కదండీ' అన్నాడు లక్ష్మణరావు.


'ఆదివారం అయినా పరవాలేదు. నేను ఇంటి దగ్గరే ఉంటాను. మీరంతా రండి' అని విద్యార్థులకు చెప్పారు.

పిల్లలంతా కదిలారు. దీపక్ మాత్రం సీట్లో కూర్చునే ఉన్నాడు. సత్యం మాష్టారు ఏదో కొద్దిమందికే ప్రైవేటు చెబుతున్నారు.

దీపక్ నెమ్మదిగా లేచి మాష్టారు దగ్గరకు వచ్చి 'ఏం దిగాలుగా కూర్చున్నారు' అని అడిగాడు.

'ఏం దీపక్! నీవు ఇంకా వెళ్ళలేదా? వెళ్ళు, వెళ్ళు' అని సౌమ్యంగా అన్నారు మాష్టరు.

ఫోన్ నెం: 21386



Saradha®
KNITTING MILLS
TIRUPUR-638604.

'మీకు జీతాలు ఇంకా అందలేదా? చనువుగా అడిగాడు.

'అవన్నీ నీకెందుకులే? విసుగ్గా అన్నారు మాష్టరు.

ఇంతలో ఇంట్లో నుండి అమ్మగారు నెమ్మదిగా వస్తూ —

'ఇంట్లో బియ్యం నిండుకున్నాయి. ఇరుగు పొరుగుకి వెళ్ళినా లాభం లేకపోయింది. ఈ రోజు చుట్టాల ముందు పరువు నిలబడేటట్టు లేదు' అంది దిగాలుగా.

వెంటనే దీపక్ అందుకుని 'మాష్టరూ! మీరేం అనుకోనంటే మా అమ్మనడిగి బియ్యం తెస్తానండి' అన్నాడు. మాష్టరు కొంచెం సంకోచించారు. అమ్మగారు దీపక్ వైపు చూస్తూ 'చూడు బాబూ! ఏదో అప్పుగా బియ్యం పట్రా నాయనా! మాష్టర్ జీతాలు అందగానే తీర్చేస్తాం' అనే మాటలు పూర్తిగా వినకుండగనే, మాష్టరుగారికి బియ్యం తేవాలనే ఆశతో దీపక్ పుస్తకాలు చేతపట్టుకుని పరుగెత్తాడు.

దీపక్ ఇంట్లో అమ్మకోసం చూశాడు. అమ్మ ఆలయంకి వెళ్ళింది అప్పిలమ్మను పిలిచి బియ్యం మూటకట్టి తానే భుజం మీద వేసుకుని అతి కష్టం మీద మాష్టారి ఇంటివైపు బయలుదేరాడు.

♦ ♦ ♦

ఉదయం జరిగినదానికి ప్రతిఫలం ఇలా జరుగుతుందని ఊహించలేదు దీపక్. ఎంతసేపైనా మనసు కుదుట పడలేదు. ఎన్నిసార్లని కళ్ళు మూసిన నిద్రరావడంలేదు. కళ్ళు మూసిన, తెరచిన మాష్టరు కనిపిస్తున్నారు. శరీరం వేడెక్కింది. దీపక్‌కి జ్వరం వచ్చినట్లు అనిపించింది.

(సశేషం)